శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



# జొన్నవాడ లో ఆకాశదీపం

## జొన్నవాడలో ఏ కార్యక్రమాలు జరుగుతున్నాయో తెలియడం లేదంటున్న ప్రజలు



**బుచ్చి నవంబర్ 2 ప్రభాతవార్త** పవిత్ర పుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయి సన్నిధిలో కార్తీక మాసం ప్రారంభం సందర్బంగా శనివారం సాయింత్రం ఆలయ ప్రాంగణంలో ఆకాశదీపం కార్యక్రమాన్ని అర్చకులు, వేదపండితులు నిర్వహించారు. కార్తీక మాసం అంటే జొన్నవాడకు భక్తులు పెద్దఎత్తున తరలి వచ్చేవారు. కాని ఈ సంవత్సరం జొన్నవాడలో ఏ కార్యక్రమాలు జరుగుతున్నాయో తెలియడం లేదని భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గతంలో కార్తీకమాసంలో ప్రతి వారం ఏదో ఒక కార్యక్రమం జరిగేయి. ఆవిషయం ప్రజలకు ప్రచార మాధ్యమాల ద్వారా భక్తులకు తెలిసేది. కాని ఈ సంవత్సరం కరపత్రాలే చూడలేదని భక్తులు విమర్శలు చేస్తున్నారు. ఏ ఆలయానికైనా భక్తులు ఎక్కువ మంది వస్తేనే ఆలయం కళకళ లాడుతుంది. కాని జొన్నవాడ ఆలయంలో ఏ కార్యక్రమాలు జరుగుతున్నాయో తెలియకపోతే ఏ విధంగా రావాలంటు భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి చొరవ తీసుకొని జొన్నవాడలో జరగబోయే పూజలు,కార్యక్రమాలు ప్రజలకు తెలిసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## టీటీడీ చైర్మన్‌గా నియమితులైన రాజగోపాల్‌నాయుడు ని కలిసిన ఇంటూరి రాజేష్



**కందుకూరు, నవంబర్ 2, ప్రభాతవార్త** టీటీడీ చైర్మన్‌గా నియమితులైన బొల్లినేని రాజగోపాల్‌నాయుడుని హైదరాబాద్‌లోని వారి ఆఫీసులో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బీద రవించద్రతో నూకసాని భేటీ



**నెల్లూరు, నవంబర్ 2, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ, మాజీ జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్రని మాగుంట లేఅవుట్‌లోని రవిచంద్ర నివాసంలో ఆంధ్రప్రదేశ్ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూతనంగా ఎన్నికై బాధ్యతలు చేపట్టిన అనంతరం శనివారం తొలిసారిగా నెల్లూరు నగరానికి విచ్చేసిన నూకసాని బాలాజీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బాలాజీని బీద రవిచంద్ర, జ్యోతి దంపతులు శాలువా కప్పి పుష్పగుచ్ఛాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు. ఎనెల్ ఆసుపత్రి చైర్మన్ నాగేంద్ర ప్రసాద్, మాజీ ఎంపీపీ శ్రీకుర్తి రవింద్రబాబు, అధికార ప్రతినిధి చెముకుల కృష్ణచైతన్య, బొమ్మి సురేంద్ర, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వైద్యానికి పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు



**కావలి, నవంబర్ 02 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వైద్యానికి పెద్దపీట వేస్తూ ప్రజలను ఆదుకుంటున్నారని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. కావలి ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం 22మంది లబ్దిదారులకు సియం సహాయనిధి నుంచి 22,04,735 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. అనారోగ్య కారణంగా పలు ఆసుపత్రుల్లో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న 22 మంది లబ్దిదారులకు చెక్కులను అందచేయడం జరిగిందన్నారు. ఆరోగ్యంపట్ల నిర్లక్ష్యం వహించకుండా ఉండాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పేదల ఆరోగ్య సంరక్షణకోసం ఏర్పాటు చేసిన ఆరోగ్యశ్రీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఇతర ప్రాంతాల్లో వివిధ వైద్యశాలలో శస్త్రచికిత్సలు చేయించుకున్నవారు ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తులు చేసుకోవచ్చునని చెప్పారు. మా నాయకులు మీకు అండగా ఉంటారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కుటుంబపెద్దగా అందరి బాగోగులు చూసుకుంటారన్నారు. ఎవ్వరూ అధైర్యపడవలసిన అవసరంలేదని ఎమ్మెల్యే దగుమాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధానకార్యదర్శి జ్యోతిబాబురావు, టిడిపి నేతలు తటవర్తివాసు, ఏగూరి చంద్రశేఖర్, తిరివీధి ప్రసాద్, కండ్లగుంట మధుబాబునాయుడు, టిడిపి, బిజెపి, జనసేన నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న మూడు టిప్పర్లు సీజ్



**ఉలవపాడు, నవంబర్ 2, ప్రభాతవార్త** ఉలవపాడు మండలం రాజుపాలెం జంక్షన్ వద్ద ఇసుక అక్రమ రవాణా చేస్తున్న మూడు టిప్పర్లు సీజ్ చేసినట్లు జిల్లా మైనింగ్ రెవెన్యూ అధికారి కే.సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం సాయంత్రం ఉలవపాడు పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్లను గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు ఆయన చెప్పారు. పెన్నానది భూముల నుంచి అధికారుల వద్ద ఎటువంటి అనుమతులు లేకుండా ఒంగోలు వైపుగా టిప్పర్ల ద్వారా అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు తెలిపారు. అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.

## వైద్యుల నిర్లక్ష్యానికి మహిళ మృతి

**నెల్లూరు క్రైం, నవంబర్ 2, ప్రభాతవార్త** వైద్యుల నిర్లక్ష్యంతో తమ తల్లి మృతి చెందింది అంటూ రాచూరి కేశవరావు అనే వ్యక్తి శనివారం దర్గామిట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుదారు కథనం మేరకు స్థానిక బుజబుజ నెల్లూరు భగత్ సింగ్ కాలనీకి చెందిన రాచరి లక్ష్మి (52) అక్టోబర్ 29వ తేదీ తీవ్ర అనారోగ్యానికి గురికావడంతో నగరంలోని ప్రైవేటు ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తీసుకెళ్లారు. అక్కడ చికిత్సకు ఎక్కువ నగదు అవసరం కావడంతో తమ వద్ద లేక ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. ఆసుపత్రికి తీసుకొచ్చి ఒరెండు రోజులైనా తమ తల్లికి వైద్యులు సరైన చికిత్స అందజేయలేదని, ప్రతిసారి తమను దుర్భాషలాడుతూ వాగ్వాదానికి దిగేవారని పేర్కొన్నారు. వైద్యులు ఆసుపత్రి సిబ్బంది చికిత్స అందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో తమ తల్లి శనివారం చనిపోయిందని తెలిపారు. తల్లి మృతికి కారణమైన వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆమె కుమారుడు దర్గామిట్ట పోలీస్ స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేశారు.

## నేడు జడ్పి జిల్లా సమీక్ష మండలి సమావేశం

**నెల్లూరు అర్బన్, నవంబర్ 2, ప్రభాతవార్త** జిల్లా సమీక్ష మండలి సమావేశం జిల్లా ఇన్చార్జి మంత్రి ఎన్ఎండి ఫరూక్ అధ్యక్షతన ఆదివారం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 2.30 గంటలకు పొదలకూరు రోడ్డులోని జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగే జిల్లా సమీక్ష మండలి సమావేశంకు జిల్లా మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పొంగూరు నారాయణ, శాసన సభ్యులు మండలి సభ్యులు పాల్గొంటారని, జిల్లా అధికారులందరూ తగిన సమాచారంతో సమావేశానికి హాజరుకావాలని ఆయన కోరారు.

## సోమశిల నీటిమట్ట



**అనంతసాగరం,నవంబర్2ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శనివారం 20,892 వేల క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 69.83టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 5, ఎన్ఎఫ్‌సికి 500, పెన్నా డెల్టాకు 2100, కండలేరు వరద కాలువకు పదివేల క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.461మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# గుంతలు లేకుండా చేయడమే గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి





**చేజర్ల నవంబర్ 2 ప్రభాతవార్త** గత ప్రభుత్వం విస్మరించిన అన్ని రహదారులను మరమ్మత్తులు చేపట్టి ఏ ఒక్కరోడ్డుపైన కూడా గుంటలు లేకుండా ప్రజలందరూ సాఫీగా ప్రయాణం చేయడమే గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కున్నారు. శనివారం ఉదయం చేజర్ల మండల మామూడూరు గ్రామంలో మిషన్ పాట్‌హోల్‌ఫ్రీ కార్యక్రమాన్ని మంత్రి లాంచనంగా ప్రారంభించారు. గుంటల మయమైన రోడ్డుపై కంకరచిప్స్ వేసి గుంతలున పూడ్చే పనులను స్దానిక ప్రజాప్రతినిధులతో అధికారులతో కలిసి మొదలు పెట్టారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు గత ప్రభుత్వం ఐదేళ్ళలో ధంసం చేసిన రోడ్లను మనకు ఆస్తిగా ఇచ్చి వెళ్ళిందని అటువంటి రోడ్లను బాగు చేయడానికి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయు శ్రీకారం చుట్టడం శుభపరిణామని అన్నారు. ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ రోడ్లపై పడిన గుంటలు పూడ్చేందుకు కోట్లాది రూపాయాలు నిధులు మంజూరు చేసినట్లు మంత్రి చెప్పారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 3.47 కోట్లతో 15 ఆర్అండ్‌బి రోడ్డుపనులను మొదలు పెట్టినట్లు మంత్రి వివరించారు. వచ్చే మార్చి 31 లోగా ఆత్మకూరు నియోజకవర్గంలో 70 కోట్లతో పంచాయితీరాజ్, ఆర్అండ్‌బి రహదారులకు మరమ్మత్తు పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామని మంత్రి తెలిపారు.ఈకార్యక్రమంలో ఆర్అండ్‌బి ఎస్ఇ గంగాదర్, ఆత్మకూరు ఆర్‌డిఒ పావని,తెలుగుదేశం పార్టీ సినీయర్ నాయకుడు తాళ్లూరు గిరినాయుడు, అన్నలూరు శ్రీనివాసులునాయుడు,రావి పెంచల రెడ్డి, కొమ్మి సిద్దుల నాయుడు, అచ్చాల నారాయణరెడ్డి,వేలూరు కేశవ చౌదరి స్దానిక ప్రజాప్రతినిదులు మండల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి మదిలో చెదరని జ్ఞాపకం గౌతమ్

### మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి



**మర్రిపాడు, నవంబర్2ప్రభాతవార్త:** ప్రజాక్షేత్రంలో ప్రజలకు అందించిన సేవలతో ప్రతి నాయకుడు వారికి గుర్తిండిపోతారని అయితే మా మేకపాటి గౌతమ్ ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకొని ప్రతి ఒక్కరి ప్రేమాభిమానాలకు పాత్రుడై అందరి మదిలో చెదరని జ్ఞాపకంగా నిలిచిపోయాడని నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యుడు మేకపాటి రాజమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి 53వ జయంతి సందర్భంగా మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలో ని మేకపాటి నివాసంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల నుంచే కాక జిల్లా నలుమూలల నుంచి వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు , మేకపాటి అభిమానులు పాల్గొని గౌతమ్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి , ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డిలు కేక్ కట్‌చేసి కార్యకర్తలకు , అభిమానులకు పంచిపెట్టారు. ఈసందర్బంగా కార్యకర్తలు జోహార్ గౌతమన్న అంటూ నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి ఆత్మకూరు నియోజకరవ్గ అభివృద్ధికోస ం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని , ప్రజల అభిమానాన్ని చూరగొన్న ఆయన మరుపురాని నేతగా నిలిచిపోయారన్నారు. రాజకీయాల్లో హుందాగా నిలిచిన ఆయన రాజమోహన్‌రెడ్డికి ధీటుగా ఉండేవారన్నారు. రానున్న రోజుల్లో గౌతంరెడ్డి ఆశయాల కోసం అహర్నిశలు కృషి చేస్తామని, ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన అభివృద్ధికి తమవంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు.

# కుటుంబ కలహాలను రాజకీయం చేయొద్దు

### అభివృద్ధి సంక్షేమం చేతకాక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు

### మాజీ మంత్రి కాకాని



**నెల్లూరు రూరల్, నవంబర్ 2, ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ అనే పేరుతో ఎన్నికల ముందు ప్రజల్ని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక ఆ ఊసే లేదని వైఎస్ఆర్‌సిపి మాజీ మంత్రి నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి ఎద్దేవా చేశారు. జగన్మోహన్ రెడ్డి ఒక ప్రణాళిక ప్రకారం సంక్షేమ కార్యక్రమాలు అందిదిస్తే ఇప్పటి చంద్రబాబు ప్రభుత్వం తలతోక లేకుండా సంక్షేమ పథకాలు పేరుతో ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వంలో వైఎస్ జగన్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రాలకు ఇప్పుడు కూటమి ప్రభుత్వం చేస్తున్న పనులకు నక్కకు నాగలోకానికి ఉన్నంత వ్యత్యాసం ఉందని ఆయన అన్నారు. సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితం అని చెప్పి ఇప్పుడు ఎవరికి వస్తుందో ఎవరికి రాదో ఎవరు అర్హులు ఎవరు అన్నారు. సంక్షేమ అభివృద్ధి చేతకాక డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా జగన్‌ని తిట్టడమే పనిగా పెట్టుకున్నారన్నారు. వైఎస్ షర్మిల జగన్‌ల మధ్య కుటుంబ కలహాలును తీసుకొని చంద్రబాబు ఆయన కుమారుడు లోకేష్ రాజకీయాలు చేయడం సరికాదన్నారు. సోషల్ మీడియా వేదిక లోకేష్ వైఎస్ విజయమ్మ ప్రమాదం పై అనుమానాలు వ్యక్తం చేస్తున్నట్లు పోస్టులు పెట్టడం హేయమైన చర్య అని అన్నారు. అలా అనుకుంటే జూనియర్ ఎన్టీఆర్ యాక్సిడెంట్‌లో నందమూరి హరికృష్ణ రోడ్డు ప్రమాదంలోను మిమ్మల్ని మేము అనుమానించాల్సిందేనని అన్నారు. ఇకనైనా ఇలాంటి వాటిపై రాజకీయాలు చేయొద్దని హేతవు పలికారు. ఈ సందర్బంగా జనసేన అని పవన్ కళ్యాణ్ పై సెటైర్లు వేశారు. వయసుకు షర్మిలకు అండగా నిలుస్తామంటున్న పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం వచ్చాక ఎంతోమంది మహిళలపై అఘాయిత్యాలు జరుగుతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.

# అన్న ఆశయ సాధనకు కృషి చేస్తాం : వైసిపి నాయకులు





**ఆత్మకూరు,నవంబర్2ప్రభాతవార్త:** ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యునిగా రెండుసార్లు విజయం సాధించి వైసిపి ప్రభుత్వం లో అత్యధిక శాఖల మంత్రిగా ప్రజలకు సేవలందిస్తూ హఠాన్మరణం చెందిన దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి ఆశయ సాధనకు ఆయన సోదరుడు , మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి తో కలసి కృషి చేస్తామని వైసిపి పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి పేర్కొన్నారు. దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి 53వ జయంతి సందర్బంగా పట్టణం వైసిపి ఆధ్వర్యంలో ఎంజిఆర్ మెమోరియల్ బస్టాండ్ వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బస్టాండ్‌లోని మేకపాటి గౌతంరెడ్డి విగ్రహాన్ని పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రతి ఒక్కరూ నివాళులర్పించారు. నియోజకవర్గంలోని పలు మండలాల కన్వీనర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలసి కేక్ కట్‌చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్బంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మచ్చలేని రాజకీయం చేసి ప్రతి ఒక్కరికి ఆప్తుడిగా నిలిచిన మేకపాటి గౌతంరెడ్డి జయంతి సందర్బంగా ఆయనకు నివాళులర్పిస్తున్నా మన్నారు. పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి మాట్లాడుతూ దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డిపై అభిమానంతో నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు హాజరై జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు. ఆత్మకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేసిన మేకపాటి గౌతంరెడ్డి ఆశయ సాధనకు విక్రమన్న కృషి చేస్తున్నారన్నారు. ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ద్వారా ప్రజలకు అవసరమైన అన్నింటిని సమకూర్చి గౌతంరెడ్డి సంకల్పాన్ని ఆయన పూర్తి చేస్తారన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి సభ్యురాలు ప్రసన్న లక్ష్మి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొండా వెంకటేశ్వర్లు, సిండికేట్ ఫార్మర్స్ సొసైటీ మాజీ చైర్మెన్ నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, పలువురు కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, సోషల్ మీడియా లీడర్లు పాల్గొన్నారు.

# రహదారులతో గ్రామాలకు మహర్ధశ

### ఎమ్మెల్యే ఇంటూరి

### గుంతల రహిత కందుకూరు నియోజకవర్గం నా లక్ష్యం





**కందుకూరు, నవంబర్ 2, ప్రభాతవార్త** రహదారుల అభివృద్దేతోనే గ్రామాల అభివృద్ధి ముడిపడి ఉందని అందుకు అనుగుణంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టారని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. శనివారం మేదరమెట్లపాలెం పంచాయతీలోని బస్సు షెల్టర్ వద్ద నుంచి పెదపవని గ్రామానికి వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు మరమ్మత్తుల కార్యక్రమానికి ఎమ్మెల్యే నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. గుంతలమయంగా మారిన రోడ్డుకు శాసనసభ్యులు ప్రత్యేక శ్రద్ద తీసుకొని రూ.18లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించారు. అంతకుముందు గ్రామంలోకి వచ్చిన ఎమ్మెల్యేకి మేదరమిట్లపాలెం గ్రామ ప్రజలు, టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ప్రజలు విశ్వసించి కూటమి ప్రభుత్వాన్ని ప్రజల గెలిపించుకున్నారని, వారి నమ్మకాన్ని నిలబెడుతూ గెలిచిన 100 రోజులలో అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి వారి నమ్మకాన్ని నిలబెట్టుకున్నా మని ఎమ్మెల్యే తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధికార్యక్రమాలకు నిధులు లేక ఎక్కడికి అక్కడ రోడ్లన్నీ గుంతల మయమయ్యాయని, రహదారులపై ప్రయాణం చేయాలంటే ప్రజలు నరకం చూశారని ఎమ్మెల్యే ఆరోపించారు. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో సంక్రాంతి పండుగ నాటికి గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా పని చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా కందుకూరు నియోజకవర్గంలో గుంతల రహిత కందుకూరును ప్రజలు త్వరలో చూడబోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కూరపాటి భాస్కర్, ఆర్అండ్‌బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ ప్రసాద్, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ చక్రధర్, గ్రామ సర్పంచ్ కూరపాటి మాధవి, పార్టీ నాయకులు కూరపాటి శ్రీనివాసులు, షేక్ నాయబ్ రసూల్, గొరైపాటి సాంబయ్య, సోంపల్లి మనోహర్, అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల సభ్యులు, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉల్లాస్‌పై శిక్షణా కార్యక్రమం




గుడ్లూరు, నవంబర్ 2, ప్రభాతవార్త గుడ్లూరు మండల మహిళా సమాఖ్య కార్యాలయం నందు ఉల్లాస్(15 సంవత్సరాలు పైబడిన మహిళలకు చదువు నేర్పించడం) పై మండల స్థాయిలో శిక్షణా కార్యక్రమంను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నీలాంబరి, ఏపీఎం చిన్నబాబు, సీసీలు, వీఓఏలు పాల్గొన్నారు.

## మాదిగలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిచండి




**నెల్లూరు అర్బన్, నవంబర్ 2, ప్రభాతవార్త** సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ స్టేట్ ప్రెసిడెంట్ పందిటి సుబ్బయ్య నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌తో శనివారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాదిగలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ కార్యక్రమంలో దీపోగు బాబు, చిన్నయ్య నందిపాటి డానియల్ జలారి శీను తదితరులు పాల్గొన్నారు.

## శని చక్రవర్తికి విశేష పూజలు

**విడవలూరు, నవంబర్ 2, ప్రభాతవార్త** మండలం ముదివర్తి గ్రామం పెన్నా నది తీరాన కొలువైన శని చక్రవర్తికి శనివారం విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయం అభిషేకాలు, అర్చనలు, హోమాలు కాలభైరవునికి వివిధ రకాల పూలతో అలంకరణ చేశారు. జిల్లాలో పరిసర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా ఆలయ సేవకులు వ్యవహరించారు. ఆలయ వ్యవస్థాపకులు పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## సర్వసాధారణంగా గ్రామసభ




కొడవలూరు (విడవలూరు), నవంబర్ 2, ప్రభాతవార్త మండలం యల్లాయపాలెం పంచాయితీ కార్యాలయంలో రీ సర్వే గ్రామ సభ కార్యక్రమం తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రీ సర్వే డిటి అరుణ్ కుమార్ మాట్లాడుతూ రైతులు భూమి విస్తరణం తగ్గడం, అడంగల్‌లో పేర్ల మార్పులపై అర్జీలు ఇవ్వడం జరిగిందన్నారు. వీటిని సంబంధిత అధికారులకు తెలిపి 15 రోజుల్లో సమస్యను బట్టి పరిష్కారం జరుగుతుందన్నారు. అనంతరం రైతుల వద్ద నుండి అర్జీలు స్వీకరించారు. ఈ మండల సర్వేయర్ శ్రీలత, ఆర్ఐ సునీల్, వీఆర్ఓలు వెంకటేశ్వర్లు, సుబ్బయ్య, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకయ్య స్వామికి పూజలు



విడవలూరు, నవంబర్ 2, ప్రభాతవార్త విడవలూరు పశు వైద్యశాల ఆవరణం గూడూరు శ్రీనివాసులు నివాసంలో వెలసియున్న వెంకయ్య స్వామికి శనివారం పూజలు నిర్వహించారు. స్వామి వారికి ఉదయం అభిషేకం, పూలంగి సేవ కార్యక్రమాలు చేశారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం భక్త భజన మండలి వారిచే భక్తి గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా ఆలయ వ్యవస్థాపకులు వ్యవహరించారు.

## స్టేషన్ పరిధిలో చెట్లు తొలగింపు



విడవలూరు, నవంబర్ 2, ప్రభాతవార్త మండల కేంద్రం స్థానిక పోలీస్ స్టేషన్ పరిధి చుట్టుపక్కల ముళ్ళ చెట్లు విపరీతంగా ఉండడంతో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ నరేష్ చొరవతో చెట్లను తొలగించారు. కొద్ది రోజుల నుండి స్టేషన్ ఆవరణ ప్రాంతంలో పిచ్చి మొక్కలు ఉండడం విషపురుగులు విపరీతంగా స్టేషన్‌లోకి ప్రవేశించిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఎస్ఐ చొరవతో పోలీస్ స్టేషన్ ప్రాంతం పరిశుభ్రంగా ఏర్పడి వెలుగు నింపింది.

## అభివృద్ధి కార్యక్రమానికి ఎమ్మెల్యే రాక



కొడవలూరు (విడవలూరు), నవంబర్ 2, ప్రభాతవార్త మండలం కొడవలూరు పంచాయితీలోని రైల్వే గేటు సెంటర్ నందు అంతర్గత రోడ్లకు మరమ్మతులు చేపట్టే కార్యక్రమానికి కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొంటారని కూటమి మండల నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని పిలుపునిచ్చారు.

## హత్యకేసులో వ్యక్తికి రిమాండ్



కావలి రూరల్, నవంబర్ 2, ప్రభాతవార్త కావలి మండలం నందెమ్మపురం గ్రామానికి చెందిన కాటంగారి బాబు తండ్రి లేటు తిరుపాలు , అనునతని అమ్మ అయిన జాలమ్మను చంపిన ఆవుల మునెయ్యను , కావలి రూరల్ ఇన్‌స్పెక్టర్ అయిన జి.రాజేశ్వరరావు వారి సిబ్బందితో కలిసి కావలి మండలం చెన్నాయపాలెం దగ్గర , శనివారం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా జడ్జి రిమాండ్ విధించడమైంది.

# మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ



**నెల్లూరు అర్బన్, నవంబర్ 2, ప్రభాతవార్త** జిల్లాలో సాగు నీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికలు నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 10న నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని జిల్లా నీటి పారుదల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ దేశా నాయక్, సోమశిల ప్రాజెక్టు సూపరింటెండెంట్ ఇంజనీర్ వెంకట రమణా రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లో తిక్కన ప్రాంగణంలో సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించడానికి మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నీటి పారుదల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్‌లు మాట్లాడుతూ జిల్లాలో 490 నీటి వినియోగదారుల సంఘాల అధ్యక్షులకు, 8 డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులకులకు, 7 ప్రాజెక్టు కమిటీ చైర్మన్‌లకు ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. జిల్లాలో సాగునీటి సంఘాల ఎన్నికలు నవంబర్ 20వ తేదిన నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుందని జిల్లా స్థాయిలో సాగునీటి సంఘాల ఎన్నికల సాగునీటి సంఘాల అధ్యక్షులు ఎన్నిక నవంబర్ 21 నుండి 23 వరకు మూడు రోజులపాటు జరుగుతాయన్నారు. జిల్లాలో 490 సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించడానికి 980 మంది పోలింగ్ అధికారులను, 7 వేల 396 మంది పోలింగ్ సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. నిర్వహించేందుకు 37 మంది మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఏర్పాటు చేశామన్నారు. పూజ, నెల్లూరు రెవెన్యూ డివిజన్ అధికారి అనూష, కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి వంశీకృష్ణ, నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాస్‌పై శిక్షణ




జలదంకి, నవంబర్2, ప్రభాతవార్తఃస్థానిక ఎంపిడిఒ కార్యాలయ సమావేశపు హాలులో శనివారం నిరక్షరాశ్యతా నిర్మూలపై శిక్షణాకార్యక్రమంజరిగింది. ఈశిక్షణలో ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, చట్టాలు, న్యాయసలహాలు, మహిళలలకు అందించే సేవాకార్యక్రమాలపైన సవివరంగతెలియజేశారు. ఎంపిడిఒ బ్రహ్మ య్య, ఏపిఎంనాగమణి, వయోజనవిద్య మండల కోఆర్డినేటర్‌లు మహిళలు అన్నింట చైతన్యవంతులై సమాజాభివృద్ధిలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విఓఎలు, వాలంటీర్లు పల్గొన్నారు.

# ప్రయాణికుడిపై దాడిచేసిన ప్రైవేట్ ట్రావెల్ బస్సుడ్రైవర్

### ప్రయాణికుడికి తీవ్రగాయాలు... పోలీసుల రంగప్రవేశం

**కావలి, నవంబర్ 02 ప్రభాతవార్త** ఓ ప్రయాణికుడు మద్యం సేవించి ప్రైవేటు ట్రావెల్ బస్సులో ఎక్కాడన్న విషయంపై ఆ ట్రావెల్ బస్సుడ్రైవర్ ప్రయాణికుడుపై దాడిచేశాడు. ఈ దాడిలో ప్రయాణికుడికి తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటన కావలి ఆర్టీసి బస్‌స్టాండ్ ట్రావెల్ బస్సుల సెంటర్‌లో జరిగింది. డ్రైవర్ ప్రయాణికుడిపై దాడిచేయడంతో ప్రయాణికులు ఒక్కసారిగా బస్సులోకి దూరి డ్రైవర్‌ను చితకబాదారు. ఆ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కేకలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. వన్‌టౌన్ ఎస్ఐ సుమన్, టూటౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ గిరిబాబు, పోలీసు సిబ్బందితో సంఘటన ప్రదేశానికి ఆఘమేఘాలపై తరలివెళ్లారు. పోలీసులు ప్రయాణీకులను చెదరగొట్టారు. ప్రైవేట్ ట్రావెల్ బస్సుడ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు.

# వైభవంగా అయ్యప్పకు పూజలు



కోవూరు, నవంబర్ 2 ప్రభాతవార్త :కోవూరులోని నాగవరపమ్మ దేవస్థానంలో కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా హరిహరపుత్ర సమాజం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి రుత్వికుల పర్యవేక్షణలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. గత 12 సంవత్సరాలుగా హరిహర పుత్ర సమాజం ఆధ్వర్యంలో మల్లికార్జునరెడ్డి పర్యవేక్షణలో ఈ కార్తీక మాసంలో అయ్యప్ప దీక్ష బూనిన స్వాములకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆలయ ప్రాంగణంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉభయకర్తలు ఒబ్బారెడ్డి మల్లికార్జునరెడ్డి దంపతులు, రుత్వికులు సుబ్బయ్య స్వామి, శేఖర్‌స్వామి, తదితరులు ఉన్నారు.

## ప్రవేట్ ట్రావెల్స్ బస్సులో క్లీనర్ మృతి



అనుమసముద్రంపేట, నవంబర్2ప్రభాతవార్త: విహారి ప్రవేటు ట్రావెల్స్ బస్సు క్లీనర్‌గా పనిచేస్తున్న ఆత్మకూరు మున్సిపాల్టీ పరిధిలోని ముస్తాపురం గ్రామానికి చెందిన గడ్డం రమేష్ (30) హైదరాబాద్ నుంచి ఏఎస్‌పేటకు వస్తు మార్గ మధ్యంలో మృతిచెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. ఈమేరకు మృతుడు రమేష్ భార్య అనూష ఫిర్యాదు మేరకు ఏఎస్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకై పోలీసులు ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎ.సైదులు తెలిపారు. రమేష్ మృతితో భార్య, పిల్లలు , కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు.

# పేదలకు భోజన ప్యాకెట్లు వితరణ

కావలి రూరల్, నవంబరు 2 ప్రభాతవార్తకావలి పట్టణానికి చెందిన కోట తిరుపతమ్మ వారి తండ్రి గునుపాటి రాధాకృష్ణారెడ్డి జ్ఞాపకార్థం శనివారం సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ద్వారా స్థానిక బుడమగుంట గిరిజన కాలనీలోని పేదలకు భోజన ప్యాకెట్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా పేదలకు భోజన ప్యాకెట్లు వితరణ చేయించిన కోట తిరుపతమ్మకు ధన్యవాదాలు తెలిపారు. గునుపాటి రాధాకృష్ణారెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.



# మండలాన్ని పూర్తి అక్షరాస్యతా మండలంగా తీర్చిదిద్దాలి



**కోవూరు, నవంబర్ 2 ప్రభాతవార్త :** కోవూరు మండలాన్ని పూర్తి అక్షరాస్యతా మండలంగా తీర్చిదిద్దేలా అక్షర వెలుగు వలంటీర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయంలో శనివారం అక్షర వెలుగు వలంటీర్లకు ఉల్లాస్‌పై మండలస్థాయిలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు మండలంలో 552 మంది నిరక్షరాస్యులను గుర్తించడం జరిగిందన్నారు. వీరిని రోజూ కనీసం రెండు గంటల పాటు వారికి ఇష్టమైన సమయంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో గానీ, కమ్యూనిటీ హాల్‌లో గానీ వారికి అక్షరాస్యతపై అవగాహన కల్పించి ఈ ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా వారందరినీ పూర్తిగా అక్షరాస్యులుగా చేయాలన్నారు. గతంలో మండలంలో సాక్షరత భారత్ ద్వారా నిరక్షరాస్యతను తగ్గించి అక్షరాస్యత శాతం పెంచేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని మూడు నెలల పాటు చేపట్టి వయోజనులైన నిరక్షరాస్యులను పూర్తిగా అక్షరాస్యులుగా చేసేలా అక్షర వెలుగు వలంటీర్లు తగు చొరవ తీసుకోవాలన్నారు. ప్రధానంగా స్వయం సహాయక సంఘంలో సభ్యులుగా ఉన్నవారు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆయాలుగా పనిచేసే వారు అటువంటి వారిలో నిరక్షరాస్యులను గుర్తించి వారిలో అక్షరాస్యతపై అవగాహన కల్పించేలా దృష్టి సారించాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏపీఎం సుబ్బరాజు పలు సూచనలు చేశారు. సీసీలు రాజశేఖర్, చైతన్య, తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా బోగోలు మండల సమావేశం



బిట్రగుంట, నవంబరు 2 ప్రభాతవార్త బోగోలు మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వ సభ్య సమావేశం శనివారం ప్రశాంతంగా జరి గింది. ఎంపిపి మేకల సుజాత అధ్యక్షతన జరి గిన సమావేశంలో గ్రామాలలో ఆమోదించిన ప నులతో పాటు వివిధ సమస్యలపై చర్చ జరి గింది. ఈసమావేశంలో ఎంపిడివో సుబ్రహ్మ ణ్యం , జెడ్పీటీసీ కీర్తన, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వెలుగు కార్యాలయంలో నిరక్షరాస్యత నిర్మూలనపై శిక్షణా కార్యక్రమం




**కావలి రూరల్,నవంబరు 2 ప్రభాతవార్త** కావలిలోని సమాఖ్య వెలుగు కార్యాలయంలో శనివారం నిరక్షరాస్యత నిర్మూలనపై శిక్షణా కా ర్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కా వలి మండలంలోని 43 గ్రామాల నుండి ఇద్దరు చొప్పున స్వచ్ఛందంగా శిక్షణ ఇచ్చే టీచర్లను గు ర్తించి వారికి శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ ఇచ్చేం దుకు కావలి మండల విద్యాశాఖాధికారి బండి గోవిందయ్య, ఐసిడిఎస్ సిడిపివో సౌజన్య,సూపర్‌వైజర్లు ఎ.విజయలక్ష్మి, యం.కృపమ్మలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.ఎపియం పి.వి.కృష్ణారావు ఆధ్వర్యంలో సిసిలు ఎస్.కె.రసూల్, ఎస్.శివయ్య, చిరంజీవి, ఎన్.మాల్యాద్రిలు ఆర్థిక అక్షరాస్యతపై డిజిటల్ అక్షరాస్యత, న్యాయ సలహాలు చట్టాలపైన వివిధ సంస్థలకు సంబంధించిన మహిళలకు అందించే సేవా కార్యక్రమాలపై శిక్షణ ఇచ్చారు. మండల సమాఖ్య సిబ్బంది కె.సుమతి, అకౌంటెంట్ ఎస్.నిర్మలదేవి, 40 మంది విఓఎలు,మండల సమాఖ్య అధ్యక్షురాలు డి.థెరిస్సా, కార్యదర్శి బి.కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమం



**ముత్తుకూరు, నవంబర్ 2, ప్రభాతవార్త** కార్తీక మాసం సందర్భంగా అయ్యప్ప భక్తులకు నేటి నుంచి డిసెంబర్ రెండో తేదీ వరకు అన్నదాన కార్యక్రమాన్ని ని ర్వహిస్తున్నామని వైకాపా మండల పార్టీ అధ్యక్షులు మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి తెలి పారు. ఈ సందర్భంగా ఆయన విలేకరు లతో మాట్లాడుతూ మండలంలోని తాళ్ల పూడి పంచాయితీలోని సాయిబాబా గుడిలో మధ్యాహ్నం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మం డలంలో అయ్యప్ప భక్తులందన్నారు. మండలంలో అయ్యప్ప భక్తులందరూ అన్నప్రసాదాన్ని చేసుకోవాలని ఆయన కోరారు. గండవరం సూరి, అగ్ని, స్థానిక నాయకులుతో దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## మనస్సున్న మహానాయకుడు మేకపాటి గౌతమ్‌రెడ్డి



**వరికుంటపాడు, నవంబర్ 2,ప్ర భాతవార్త** : మనస్సు న్న మహానా య కుడు ,ప్రజల మనిషి దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి అని వరి కుంట పాడు వైకాపా నేతలు కొనియాడా రు. శనివారం దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి జయంతి సందర్భంగా బ్రహ్మణపల్లిలో మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి,యువ నాయకుడు మేకపాటి అభినవ్ రెడ్డి లతో కలిసి వరికుంటపాడు మండల పార్టీ నేతలు తరలివెళ్ళి గౌతమ్‌రెడ్డి చిత్ర పటానికి నివాళులు అర్పించి ,ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమములో మండల పార్టీ కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు, మండల బూత్ కన్వీనర్ మాగంటి శ్రీనివాసులు,మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీఅహ్మద్,మాజీ ఎఎంసి డైరెక్టర్ దాసరి ఎర్రా ఓబయ్య, తూర్పు చెన్నంపల్లి సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి,వింజమూరు వైసిపి నాయకుడు అంకెనపల్లి నరసింహారెడ్డి, నేతలు ము డియాల మురళికృష్ణారెడ్డి,మాగంటి తిరుపతయ్య, ఎల్ఐసి నారాయణ,కొమ్మలపాటి మాలకొండ్రా యుడు, అడుసుమల్లి సిసింద్రి,యర్రగూటి చెంచురెడ్డి,ముడియాల పకీర్‌రెడ్డి,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్తీకమాసంతో ఆలయాల్లో భక్తుల కిటకిట

**కావలి, నవంబర్ 2 ప్రభాతవార్త :** కార్తీకమాసం శనివారం ప్రారంభం కావడంతో భక్తులతో ఆలయాలు కిటకిటలాడుతున్నాయి. ఆలయాల ప్రాంగణాల్లో కార్తీకదీపాలు వెలిగించి భక్తులు ప్రత్యేకపూజలు నిర్వ హించారు. కావలి పట్టణం, రూరల్ ప్రాంతాలలోని ప్రతి ఆలయం కార్తీకదీపాలతో వెలుగొందుతున్నాయి. భక్తులు ఉదయం, సాయంత్రం ఆలయాల్లో కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్నారు. ఆలయాల పూజారులు భక్తులకు సౌకర్యాలు కల్పిస్తున్నారు. కావలి పట్టణంలో వేంచేసిఉన్న శ్రీ దుర్గాభ్రమరాంబసమేత మల్లేశ్వరస్వామి (కావలి శివాలయం) ఆలయంలో భక్తులు కార్తీకదీపాలు వెలిగించి ప్రత్యేకపూజలు నిర్వహించారు.

## చేనేత సహకార సంఘాలు ఏర్పాటు



**వింజమూరు,నవంబర్2ప్రభాతవార్త:** వింజమూరు మండలంలో చేనేత నూతన సహకార సంఘం ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు హ్యాండ్‌లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ అసిస్టెంట్ డైరెక్టర్ వరప్రసాద్ పేర్కొన్నారు. శనివారం వింజమూరు పట్టణంలోని నడిమూరు, బిసికాలనీ ప్రాంతాల్లో పర్యటించి చేనేతలతో వివిధ అంశాల గురించి మాట్లాడారు. అనంతరం బిసికాలనీలోని చేనేతలు నేసిన చీరలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వింజమూరు మండలంలో సుమారు 400కుటుంబాలున్నాయన్నారు. అందులో వింజమూరు పట్టణంలోనే 150 కుటుంబాల వరకు ఉన్నాయన్నారు. వీరందరికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ , అభివృద్ధి ఫలాలను అందించాలన్న సంకల్పంతో హ్యాండ్‌లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ కమీషనర్ ఆదేశాలమేరకు వింజమూరు పట్టణంలో పర్యటించామన్నారు. గతంలో వింజమూరులో సహకార సంఘం ఉండేదని, ప్రస్తుతం ఆసంఘం ద్వారా ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించనందున నూతన సంఘాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సంఘాల ఏర్పాటు తో నేతన్నకు ప్రభుత్వం అందించే రాయితీలు అందుతాయన్నారు. 200కుటుంబాల నేతన్నలున్న చోట క్లసర్ ఏర్పాటు చేసే అవకాశం ఉందన్నారు. క్లస్టర్ ఏర్పాటుతో 2కోట్లు మేర నేతన్నలు లబ్ధిపొందవచ్చన్నారు. కొత్త మగ్గాలు, సామాగ్రి, సోలార్ లైటింగ్, లిఫ్టింగ్ మిషన్, 25చదరపు గజాల్లోవర్క్ షెడ్‌ను ఏర్పాటు చేసుకుంటే 1.25లక్షల రూపాయలు రుణం ఇస్తారన్నారు. క్లస్టర్ ఏర్పాటుకు 10శాతం లబ్ధిదారు వాటా కాగా 90శాతం కేంద్ర ప్రభుత్వం రాయితీ అందిస్తుందన్నారు. చేనేత కార్మికుల జీవనం మెరుగుపడేందుకు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల చొరవతో నేత కార్మికులకు అన్ని విధాల సంక్షేమ ఫలాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో వింజమూరు మండల ఫీల్డ్ ఆఫీసర్ మాధవీలత, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ ఓంకారం నారాయణ, చేనేత సంఘ నాయకులు నీలం పెరుమాళ్ళు, స్థానికులు పాల్గొన్నారు.

## చెన్నై ఆసుపత్రికి వెళ్లి పించన్ పంపిణీ



కోవూరు, నవంబర్ 2 ప్రభాతవార్త : కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన నాశిన చైతన్య డయాలసిస్ పేషెంట్. అతనికి డయా లసిస్ పింఛన్ కూడా ప్రభుత్వం మంజూరు చేసింది. ప్రస్తుతం చైతన్య చెన్నై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు పోతిరెడ్డిపాలెం వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకటేష్, బిల్ కలెక్టర్‌లు చెన్నైకు వెళ్లి చైతన్యకు పిం ఛన్ అందజేశారు. ఇందుకు వారిరువురిని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి ప్రత్యే కంగా అభినందించారు.

## లోకాయుక్త ఫిర్యాదుపై పరిశీలన



**కోవూరు, నవంబర్ 2 ప్రభాతవార్త :** కోవూరు గ్రామ పంచాయతీ పరిధిలోని డీటీసీపీ అప్రూవల్ పొందిన లేఅవుట్‌లో ఓపెన్ స్థలాన్ని టి. శ్రీనివాసులు అనే వ్యక్తి ఆక్రమించి ఉన్నారని సంఘ సేవకులు రామచంద్రరావు లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించిన స్థలాన్ని శనివారం ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు నిశిత పరిశీలన చేపట్టారు. నివేదికను తయారు చేసి జిల్లా అధికారులకు అందజేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఈవోపీఆర్డీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ రమేష్ గౌడ్, గ్రామ రెవెన్యూ అధికారి శ్రీనివాసులురెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు ఉన్నారు.

## ఆట పాటలతో కూడిన విద్యను అందించాలి



కోవూరు, నవంబర్ 2 ప్రభాతవార్త :అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యను అభ్యసించే చిన్నారులకు ఆట పాటలతో కూడిన విద్యను అందించాలని ఇన్‌చార్జి సీడీపీవో ప్రసన్నలక్ష్మి అ న్నారు. కోవూరు ప్రాజెక్టు పరిధిలోని రైల్వే రోడ్డులో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని శనివారం ఆమె ఆకస్మికంగా పరిశీ లించారు. ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల పరి సరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా తగు చొరవ తీసు కోవాలన్నారు. అదేవిధంగా గర్భవతులకు, బాలింతలకు క్రమం తప్పకుండా ప్రభుత్వం అందించే పౌష్టికా హారాన్ని అందించేలా అంగన్‌వాడీ కార్యకర్తలు తగు చొరవ తీసుకోవాలన్నారు. ఎవరైనా గర్భవతుల్లో రక్తహీ నతతో బాధ పడుతుంటే అటువంటి సమాచారాన్ని సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయలు ఉన్నారు.

## ఘనంగా గౌతంరెడ్డి జయంతి వేడుకలు



**మర్రిపాడు, నవంబర్2ప్రభాతవార్త:** మర్రిపాడు సెంటర్‌లోని వైసిపి కార్యాలయంలో శనివారం దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి 53వ జ యంతి వేడుకలను మర్రిపాడు ఎంపిపి గంగ వరపు లక్ష్మీశ్రీనివాసులునాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్‌క ట్‌చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈకార్యక్ర మంలో జెసిఎస్ మండల కన్వీనర్ సిద్దంరెడ్డి రమామోహన్‌రెడ్డి, మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, జిల్లా సేవాదళ్‌జాయింట్ సెక్రటరీ చంద్ర నారాయణస్వామి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గంగినేని రవీంద్రబాబు, సోషల్‌మీడియా కోకన్వీనర్ పొంగూరు సుధాకర్, దశరథ, పొంగూరు సర్పంచ్ మాగంటి శ్రీనివాసులురెడ్డి,మైనార్టీ నాయకులు ఎస్.కె.మౌలాలి, జయరామిరెడ్డి, వెంగయ్య, ఓబులురెడ్డి, విద్యార్థి సంఘం అధ్యక్షుడు విష్ణు, పఠాన్ గౌస్, గంగవరపు గోవర్ధన్, కత్తి పద్మారావ్, ఓబులేసు, నర్శింహులు, పలు గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు, ఎంపిటిసి సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి కేంద్రంలో పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దగుమాటి



**కావలి, నవంబర్ 02 ప్రభాతవార్త :** కావలి మున్సిపాలిటి పరిధిలోని 17వ వార్డులో టిడిపినేత మార్పుడి బాలఅంకయ్య మనవడు గౌతం పుట్టినరోజు వేడుకల్లో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొని చిన్నారులను ఎంతగానో అలరించారు. కావలి బుడమగుంట అంగన్‌వాడి ప్రీప్రైమరీ స్కూల్‌లో శనివారం ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి ముఖ్యఅతిథిగా పాల్గొని పిల్లల సమక్షంలో ఆయన కేక్ కట్‌చేశారు. చిన్నారులకు బట్టలు, పండ్లు, చాక్లెట్స్ అందచేశారు. అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారులతో కొంతసేపు ఆయన సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అద్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, కూటమినేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమయపాలన తప్పనిసరిగా పాటించాలి




**నెల్లూరు, నవంబర్ 2, ప్రభాత వార్త-వైద్యం :** ఎఫ్ఆర్ఎస్ హాజరు నమోదు చేస్తూ సమయపాలన తప్పనిసరిగా పాటిస్తూ విధుల్లో అలసత్వం వహించకూడదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారి డాక్టర్ మల్లి పెంచలయ్య సూచించారు. శనివారం నగరంలోని సంతపేటలో ఉన్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారి ఎం.పెంచలయ్య, జిల్లా క్షయ లెప్రసీ, ఎయిడ్స్ కంట్రోల్ ఆఫీసర్ ఎస్‌కే ఖాదర్ వలి, జిల్లా సహాయ మలేరియా అధికారి వి.నాగార్జునరావు ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ ప్రాధమి ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాల ల్యాబ్ టెక్నీషియన్స్‌కి మాసాంతపు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెంచలయ్య మాట్లాడుతూ అందరూ ల్యాబ్ టెక్నీషియన్‌లందరూ ల్యాబ్‌లో పరీక్షలను మంచిగా నిర్వహించి సరియైన ఫలితాలను అందజేయాల్సిందిగా తెలియజేశారు. అనంతరం డాక్టర్ ఎస్‌కే ఖాదర్‌వలి మాట్లాడుతూ క్షయ వ్యాధికి సంబంధించిన కళ్లె పరీక్షలను తగిన ప్రమాణాలతో నిర్వహించి నిర్దేశిత లక్ష్యాలను సాధించవల్సినదిగాను, అన్ని అనుమానిత క్షయ వ్యాధిగ్రస్తులను పరీక్షించి సరియైన ఫలితాలను అందించాల్సిందిగాను వాటికి సంబంధించిన వివరాలను యాప్స్‌లో పొందుపరచాలని తెలియజేశారు. అనంతరం సహాయ మలేరియా అధికారి వి.నాగార్జునరావు మాట్లాడుతూ మలేరియా యాక్టివ్ పాసివ్ రక్త పరీక్షల నమూనాలను నిర్దేశిత లక్ష్యాల ప్రకారం 100 శాతం పూర్తి చేయాల్సిందిగా తెలియజేశారు. ఈ సీజన్లో జ్వరపీడితులు ఎక్కువగా నమోదవుతున్న కారణంగా అందరికి సకాలంలో రక్త పరీక్షలను నిర్వహించి వాటి యొక్క సక్రమమైన ఫలితాలను అందించి మలేరియా, డెంగ్యూ వ్యాధుల ఫలితాలను తొందరగా గుర్తించి తగిన చికిత్స అందజేసి వ్యాధులు ప్రబలకుండా చేయకుటకు దోహదపడాల్సిందిగా తెలియజేశారు. అలాగే వారంతపు, మాసాంతపు రిపోర్టులను సకాలంలో జిల్లా కార్యాలయానికి అందజేయాలని సూచించారు. ఈ సమావేశానికి జిల్లాలోని అందరూ ల్యాబ్ టెక్నీషియన్స్, క్షయ వ్యాధి నిర్మూలన సిబ్బంది, మలేరియా నిర్మూలన కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సంగం పిహెచ్‌సిలో రోగులకు బ్రెడ్లు పంపిణి



**సంగం నవంబర్ 2 ప్రభాతవాం :** మండల కేంద్రమైన సంగంలో దివంగతనేత మేకపాటి జయంతిని ఘనంగా నిర్వహించారు. వైసిపినా యకులు కంఠాబత్తిన రఘునాదరెడ్డి ఆధ్వర్యంలో పిహెచ్‌సిలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కంఠా బత్తి రఘునాదరెడ్డి మాట్లాడుతుఅజాత శత్రువుగా పేరు తెచ్చుకున్న గొప్పనాయకుడు దివంగత నేత మేకపాటి గౌతంరెడ్డి అని ఆయన కొనియాడారు. ఆత్మకూరు నియోజకవర్గం ప్రజలు ఆయనను ఎప్పటికి గుర్తుంచుకుంటారని అన్నారు. ఈకార్యక్రమంలో వైసిపినాయకులు తుంగా ఇందుదర్‌రెడ్డి, ఎం.దేవసహాయం, పలువురు వైసిపినాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



**వింజమూరు,నవంబర్2ప్రభాతవార్త:** జాతీయ గ్రామీణ ఉపాదిహామీ పథకం ద్వారా చేపడుతున్న రోడ్డు నిర్మాణం పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటించాలని క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ సతీష్‌బాబు పేర్కొన్నారు. శనివారం వింజమూరు నార్త్ ఎస్సీకాలనీ లోని పోలేరమ్మ దేవాలయం నుండి మలపరాజు వాగువరకు 10లక్షల రూపాయల వ్యయంతో 2.66మీటర్ల సిసిరోడ్డు నిర్మాణ పనులను ఆయన స్థానిక ఉపాది హామీ సిబ్బందితో కలసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన ఉపాదిహామీ 15వ ఆర్థికసంఘ నిధులతో రోడ్లు ఏర్పాటు చేస్తారన్నారు. ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్ ఆదేశాలమేరకు రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా పరిశీలిస్తామన్నారు. సక్రమంగా, పారదర్శకంగా నాణ్యతాప్రమాణాలతో పనులు చేపట్టాలన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో వింజమూరు మండలానికి ప్రారంభమైన పనులను పరిశీలిస్తారన్నారు. ఈకార్యక్రమంలో క్వాలిటీ కంట్రోలర్ రమణయ్య, కిషోర్‌బాబు, ఖలీల్, ఇసి రామ్మోహన్, హాజరత్తయ్య, టిఎ రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసంలో అన్నదాన కార్యక్రమాలు ప్రారంభం



కోవూరు, నవంబర్ 2 ప్రభాతవార్త : కోవూరులో వెల సి ఉన్న గ్రామదేవత శ్రీ నాగవరపమ్మ దేవస్థానంలో హరిహరపుత్ర సమాజం ఆధ్వర్యంలో 40 రోజులు పాటు అయ్యప్పదీక్ష చేపట్టిన స్వాములకు ఉచితంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించే ప్రక్రియకు శని వారం నిర్వాహకులు చర్యలు చేపట్టారు. ఈ కార్తీక మాసం అంతా ఈ ఆలయ ప్రాంగణంలో అయ్యప్పల కు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించేలా నిర్వాహకులు మల్లికార్జునరెడ్డి, న్యాయవాది ప్రసాద్‌లు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ మేరకు శనివారం అయ్యాప్ప దీక్ష చేపట్టిన స్వాములకు ఉచిత అన్నప్రసాద కార్యక్రమానికి ఉభయకర్తలుగా మల్లికార్జునరెడ్డి దంపతులు, కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

## సంగంలో మేకపాటికి ఘన నివాళి



**సంగం నవంబర్ 2 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలో దివంగతనేత మేకపాటి గౌతంరెడ్డి జయంతి సందర్భంగా వైసిపి మండల పార్టీ కన్వీనర్ పుల గం శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సంగం బ్యారేజి వద్ద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు దివంగత నేత చిరస్మరణీయుడని కొనియాడారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు తుంగాద యాకర్‌రెడ్డి, ముడిమల్లికార్జున, మదన్‌మోహన్‌రెడ్డి, పెరమన మధుసూదన్‌రెడ్డి, గుర్రం నరేష్, చందు పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన హోటల్స్ అసోసియేషన్ సభ్యులు



**కందుకూరు, నవంబర్ 2, ప్రభాతవార్త** కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణంలోని హోటల్స్ అసోసియేషన్ సభ్యులు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని శాలువాతో స త్కరించారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వ రరావు, కందుకూరు సీఐ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## అబ్దుల్ మస్తాన్ నివాసానికి వెళ్లిన పర్వతరెడ్డి



**నెల్లూరు రూరల్, నవంబర్ 2, ప్రభాతవార్త** ఇటీవల గుండె సంబంధిత అనారోగ్యానికి గురై మెరుగైన చికిత్స తీసుకుని ఇంటికి చేరుకున్న వైసిపి సీనియర్ నాయకులు అబ్దుల్ మస్తాన్‌ని నెల్లూరు జెండా వీధిలోని వారి నివాసంలో వైసిపి నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ ఒరెడ్డి పరామర్శించారు. అబ్దుల్ మస్తాన్ ఆరోగ్య పరిస్థితి గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. అబ్దుల్ మస్తాన్ త్వరగా కోలుకోవాలని, తనకు పూర్తి అండగా ఉంటానని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. వైసిపి మైనారిటీ సెల్‌రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, స్థానిక కార్పొరే టర్‌కరిముల్లా, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పరామర్శించారు.

## రావులకొల్లులో విగ్రహ ప్రతిష్ట



**ఆత్మకూరు, నవంబర్2ప్రభాతవార్త:** మండలంలోని రావులకొల్లు ఎస్సీ కాలనీలో నూతనంగానిర్మించిన శ్రీ పోతురాజస్వామి, మాతంగేశ్వరి దేవి విగ్రహ ప్రతిష్టను శనివారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీసాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్, నిత్య అన్నదాత కంచిపరమేశ్వర్‌రెడ్డి కుటుంబ సమేతంగా హాజరై పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణసమయంలో రావులకొల్లు కాలనీవాసులు పరమేశ్వరరెడ్డి ని ఆలయ నిర్మాణానికి విరాళంకోరగా 50వేల రూపాయలను అందజేశారు. అదేవిధంగా విగ్రహప్రతిష్ట సందర్భంగా హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజలు పరమేశ్వరరెడ్డి చేస్తున్న సేవలను కొనియాడి వారిని సతీసమేతంగా ఘనంగా సన్మానించారు.

## సంగం మేశ్వరుని సన్నిధిలో ఆకాశ దీపం



**సంగం నవంబర్ 2 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలోని శ్రీకామాక్షిదేవి సమేత సంగమేశ్వరుని సన్నిదిలో కార్తీకమాసం ప్రారంభం పురస్కరించుకొని ఆకాశదీపం, అఖండదీపారాధన, తో కార్తీకమాసం పూజలు ప్రారంభం అయ్యాయి. పూజా కార్యక్రమాల అనంతరం స్వామి అమ్మవారి పల్లకీసేవ ఉత్సవం కన్నుల పండుగగా జరిగింది. భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామి అమ్మవారిని దర్శించుకున్నారు. కార్తీక దీపాలు పెట్టారు.

## ఆనం రామనారాయణరెడ్డి చొరవతో సంగంలో తీరిన ప్రధానమైన సమస్య



**సంగం నవంబర్ 2 ప్రభాతవార్త** సంగంలో రహదారిపై మురుగునీటితో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఈవిషయం తెలుసుకొని మంత్రి ఆనం రామానారాయణరెడ్డి స్పందించారు. చేజర్ల మండలం మాముదూరు కార్యక్రమానికి సంగం మీదుగా వెళుతున్న సమయంలో సంగం తెలుగుదేశం నాయకులు మంత్రిని ఆపి మురుగునీటి దృశ్యాలను చూపించారు. వెంటనే స్పందించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆర్‌అండ్‌బి అధికారులతో మాట్లాడి రహదారిపై మురుగునీటి ఇబ్బందులు తొలగించాలని ఆదేశించారు. మంత్రి ఆదేశించిన గంటలోపే రహదారిపై మురుగునీటిని తొలగించి జెసిబితో మరమ్మత్తులు చేశారు. శాశ్వతి పరిష్కారానికి చర్యలు తీసుకొని వెంటనే సిసి రోడ్డు, డ్రైనేజిల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆర్‌అండ్‌భి అధికారులను ఆదేశించారు. తెలుగుదేశం నాయకులు, ప్రజలు మంత్రికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## ఈ నెల 5వ తేది జాబ్ మేళా

**కావలి రూరల్, నవంబరు 2 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎంప్లాయిమెంట్ ఆఫీస్, సీడాప్ సంయుక్తంగా ఈ నెల 5వ తేది ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 2 వరకు విక్రమ సింహపురి యూనివర్శిటీ కావలి పిజి సెంటర్‌లో జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎపిఎస్ఎస్‌డిసి జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ అబ్దుల్ ఖయ్యూం, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ వినయ్‌కుమార్, కావలి పిజి సెంటర్ ప్రిన్సిపాల్‌లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఎన్ఎస్ ఇన్స్టుమెంట్ ప్రైవేట్ లిమిటెడ్, డైకిన్ బ్లూస్టార్ క్లిమేటిక్ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలు కల్పిస్తాయని తెలిపారు. జిల్లాలోని ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్, ఏదైనా డిగ్రీ, ఐటిఐ, డిప్లమా, బిటెక్ చదివిన నిరుద్యోగ యువత ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ జాబ్ మేళాలో పాల్గొనే నిరుద్యోగ యువతీ, యువకులు ఆధార్‌కార్డు జెరాక్స్, బయోడేటా, రెస్యూమ్ తీసుకురావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్లు 6301543185, 7286822789ను సంప్రదించాలని కోరారు.

## గుంతలు లేని రోడ్ల ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం !



**కావలి, నవంబరు 2 ప్రభాతవార్త** గుంతలు లేని రోడ్ల ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన 'గుంతల రహిత ఏపి' కార్యక్రమంలో భాగంగా కావలి మున్సిపాల్టీ పరిధిలోని బుడమగుంటలో రోడ్ల మరమ్మతుల కార్యక్రమానికి శనివారం ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఆయనకు ఘనస్వాగతం పలికి సత్కరించారు. కావలి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో వుండాలని గ్రామదేవత అంకమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రోడ్ల మరమ్మతులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 826 కోట్లు మంజూరు చేశారన్నారు. ప్రజలకు సేవ చేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు తీస్తుందన్నారు. వైసిపి జగన్‌రెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్ విధ్వంసానికి చిరునామాకు మిగిలిందన్నారు. ఐదేళ్ళ వైసిపి అరాచకాలతో రాష్ట్రంలో విధ్వంసర పాలన నడిచిందన్నారు. ఇటువంటి పరిస్థితులలో ప్రజలు కూటమికి పట్టం కట్టారన్నారు. రాష్ట్రలో ఇప్పుడు అభివృద్ధి, సంక్షేమం గురించి మాత్రమే ప్రజలు మాట్లాడుతున్నారన్నారు. గత ఐదేళ్లు రోడ్లను నిర్వీర్యం చేశారన్నారు. తట్టెడు మట్టి వేసి గుంతలు పూడ్చిన పాపానపోలేదన్నారు. దీంతో ఎంతో మంది రోడ్లపైన ప్రాణాలు పోగొట్టుకున్నారన్నారు. అభివృద్ధి చేస్తారన్న నమ్మకంతో ప్రజలు సంకీర్ణ ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు. ఆర్‌అండ్‌బి, పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించి గ్రామాలను అనుసంధానం చేసి అంతర్గత రోడ్ల మరమ్మతులు పూర్తి చేస్తామన్నారు. వర్షాకాలం పూర్తయిన తర్వాత పూర్తి స్థాయిలో రోడ్ల విస్తరణ జరుగుతుందని ఎమ్మెల్యే దగుమాటి తెలిపారు. దీపావళి కానుకగా దీపం-2 పథకం కింద మూడు ఉచిత సిలిండర్లు ఇవ్వడం జరిగిందన్నారు. నేడు గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం చేపట్టి గుంతలను పూడ్చడం జరుగుతుందన్నారు.

**చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తా...**సోమశిల నుండి నీటిని విడుదల చేయడం జరిగిందని అన్ని చెరువులు జలకళను సంతరించుకున్నాయని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించే బాధ్యత తనదేనని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. రైతులు నిర్భయంగా ప్రతి ఒక్కరు పంటలు పండించుకోవచ్చునన్నారు. రైతులు ఆనందంగా వుండాలన్నదే తన ధ్యేయమన్నారు. కావలి నియోజకవర్గంలో భారీ పరిశ్రమల ఏర్పాటుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు. యువతకు భారీగా ఉద్యోగాలు లభిస్తాయన్నారు. కావలి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజలకు సేవ చేసి రుణం తీర్చుకుంటానని దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పరుగులు తీయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, టిడిపి రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి ఉప్పుటూరి బాలగురుస్వామి, టిడిపి జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, పులిమి విజయభాస్కర్‌రెడ్డి, పులిమి రామిరెడ్డి, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ. 1.05 కోట్లతో రోడ్లకు మరమ్మతులు



**కోవూరు, నవంబర్ 2 ప్రభాతవార్త :** కొత్త ప్రభుత్వం కొలువుదీరిన వేళ ఈ నాలుగు నెలల్లో ఎట్టకేలకు గుంతలమయంగా ఉన్న రోడ్లకు మరమ్మతులు చేసేందుకు దృష్టి సారించింది. ఈ మేరకు కోవూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మొత్తం 15.90 కిలోమీటర్ల మేర 1.05 కోట్ల వ్యయంతో మరమ్మతులకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు వీటికి సంబంధించిన స్థానిక ఆర్‌అండ్‌బీ డీఈ కార్యాలయంలో శనివారం సంబంధిత ఏఈలతో డీఈ వేణుగోపాల్ ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపట్టే పనులు ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి పారదర్శకంగా చేపట్టేలా సంబంధిత మండలాల ఏఈలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. చేపట్టే పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి అన్నారు. వీటిలో ఎంసీ రోడ్డు నుంచి వయా గండవరం, పెదపుత్తేడు, పెయ్యలపాలెం, ఊచగుంటపాలెం వరకు రెండు కిలోమీటర్ల మేర 25 లక్షల వ్యయంతో పనులు చేపట్టేందుకు అంచనాలు వేయడం, అగ్రిమెంట్లు కూడా పూర్తిచేయడం జరిగిందన్నారు. అదేవిధంగా బుచ్చి నుంచి ఊటుకూరు రోడ్డు మొత్తం 15.90 కిలోమీటర్ల మేర 25 లక్షల వ్యయంతో మరమ్మతులు చేపట్టనున్నామన్నారు. అదేవిధంగా ఎన్‌బీటీ రోడ్డు నుంచి మినగల్లు మీదుగా అన్నారెడ్డిపాలెం పంచాయతీ వరకు 7 కిలోమీటర్ల మేర 10 లక్షల వ్యయంతో పనులు చేపడుతున్నట్లు ఈ సందర్భంగా డీఈ పేర్కొన్నారు. అదేవిధంగా కోవూరు యల్లాయపాలెం రోడ్డు 5 లక్షల వ్యయంతో ముదివర్తి నుంచి చెర్లోపాలెం వరకు 15 లక్షలు , విడవలూరు, రామతీర్థం నుంచి తుమ్మగుంట వరకు 3 లక్షలు, వేగూరు నుంచి పార్లపల్లి మీదుగా మోడేగుంట వరకు 5 లక్షలు, ఎన్‌బీటీ రోడ్డు నుంచి కోవూరు మీదుగా దామరమడుగు వరకు 3 లక్షలు, బుచ్చి, జొన్నవాడ రోడ్డుకు 4 లక్షలు, బుచ్చి , ఊటుకూరు నుంచి విడవలూరుకు 5 లక్షలుతో మంజూరయ్యాయని, త్వరలోనే ఈ పనులు ప్రారంభించేలా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ ఏఈలు చంద్ర, నాగరాజు, తదితరులు ఉన్నారు.

## దేవస్థానంలో ఆకాశదీపం ఏర్పాటు



**కోవూరు, నవంబర్ 2 ప్రభాతవార్త :** .కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో కార్తీక మాస ప్రారంభం సందర్భంగా ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఆకాశదీపం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రుత్వికులు సుబ్బయ్య స్వామి, ఫణీంద్రస్వామి, తదితరులు ఉన్నారు.

## శబరిమలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

### టూర్ ప్యాకేజీని ప్రారంభించిన ఆర్టీసీ ఈడి గిడుగు



**నెల్లూరు, నవంబరు2 ప్రభాతవార్త-విద్య** శబరిమల వెళ్లే భక్తుల సౌకర్యార్థం తమ సంస్ద ప్రత్యేక బస్సులతోపాటూ టూర ప్యాకేజిని కూడా ప్రారంభించటం జరిగిందని ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర గిడుగు వెం కటేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం నగరంలోని స్దానిక ఆర్టీసీ ప్రధాన బస్టాండులో అయ్యప్పస్వామి దర్శనయాత్ర స్పెషల్ బ్రోచర్స్ ఆవిష్కరణ కార ్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈడి మాట్లాడుతు భక్తుల కోరిక మేరకు నెల్లూరు రీజియన్ నుండిప్రతి ఏటా శబరి మలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడపటం జరుగు తుందన్నారు. ఈ ఏడాదికూడా అత్యల్ప దరలతో భ క్తులకు శబరిమల యాత్రకు బస్సులను సిద్దంచేయటం జరిగిందన్నారు. ఐదు రోజుల ప్యాకేజీలో సూపర్ లగ్జరీ బస్సులకు రూ.4వేలు, అల్ట్రా డీల క్స్‌కు రూ.3900, ఎక్స్‌ప్రెస్ బస్సుకు రూ.3300, ధరలు నిర్ణయించటం జరిగిందన్నారు. భక్తులు కోరుకున్న రూట్స్‌లో బస్సులకు వెల్లుటకు మరో ప్యాకేజీలను ఏర్పాటుచేశామని, బస్సులు అద్దెకు తీసుకునే సౌకర్యంకూడా అందుబాటులో ఉందన్నా రు. రోజుకు 420 కిలోమీటర్ల చొప్పున లెక్కించటం జరుగుతుందన్నారు. ఐదురోజులు టూర్‌లోవెల్లే పుదు కాణిపాకం, భవాని, ఎరిమేలి, పంబ, వచ్చేప్పుడు కర్తాలం , మధురై, చెన్నై, మేల్ మరవత్తూర్ క్షేత్రాలను దర్శించటం జరుగుతుందన్నారు. ఈ బ స్సులు నవంబరు 7, 8, 20, 22, 25, 26, 28, డిసెంబరు3, 4, 6, 10, 11, 13 ,17, 18, 20, 22, 25, 28, జనవరి2025 నెలలో 3, 5, 7, తేదీల్లో నగరంలోని ప్రధాన ఆర్టీసీ బస్టాండ్ నుండి ప్రారంభం అవుతాయన్నారు. ఈ బస్సుల్లో ప్రయాణించేవారు వారి సీట్లను అడ్వాన్స్ బుకింగ్‌ద్వారా ముందుగానే బుక్ చేసుకునే సదుపాయాన్ని కల్పించామని, అందరూ తమ సంస్దను ఆదరించాలని ఆయన కోరారు. సిటిఎం షమీమ్, 1డిపో డిఎం మరళీకృష్ణ,

## అక్రమ ఇసుక దందాపై కోవూరు పోలీసుల దాడులు

### - ఒక జేసీబీ , ట్రాక్టర్, టిప్పర్లు సీజ్



**కోవూరు, నవంబర్ 2 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఇసుకను ఉచితం చేయడంతో ఇసుక మాఫియా దీనిపై ప్రత్యేక దృష్టి సారించింది. స్థానిక పెన్నానది పరివాహక ప్రాంతం నుంచి ట్రాక్టర్ల ద్వారా ఇసుకను ఒక నిర్ణీత ప్రదేశంలో డంప్ చేసేలా ఈ ఇసుక మాఫియా ప్రత్యేక దృష్టి సారించింది. అనంతరం రాత్రి వేళల్లో జేసీబీల ద్వారా టిప్పర్లకు లోడ్ చేసి ఇతర రాష్ట్రాలకు పంపించే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం ఇసుక చెన్నై, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో మన ఇసుకకు మంచి డిమాండ్ ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకుని ఇసుక మాఫియా రాత్రి వేళల్లో అక్రమ రవాణాకు తెరతీసింది. ఈ మేరకు సమాచారం తెలుసుకున్న కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లి ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న జేసీబీ, ట్రాక్టర్లు, టిప్పర్లను సీజ్ చేసి కోవూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇప్పటికే పెన్నా నది పరివాహక ప్రాంత సమీపంలో పలు నిర్జీవ ప్రదేశాల్లో పలు చోట్ల ఇసుకను డంప్ చేసి ఈ అక్రమ రవాణాకు ఇసుక మాఫియాలు తెర తీస్తున్నారు. ఇటీవల రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఇసుక విషయంలో ఎక్కడైనా యంత్రాలతో పనిచేయిస్తే వాటిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరికలు కూడా జారీ చేశారు. ప్రస్తుతం రాత్రి వేళల్లో జరుగు తున్న ఈ అక్రమ రవాణాపై జిల్లా అధికారులు కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## త్వరలో నైపుణ్య గణన సర్వే ప్రారంభం : ఎంపిపి శ్రీనివాసులు



**బుచ్చి నవంబర్ 2 ప్రభాతవార్త** రాష్ట్రంలో నైపుణ్య గణన సర్వేని అతి త్వరలో ప్రారంభించబోతున్నారని ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం ఎంపిడిఒ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు ప్రజల యొక్క నైపుణ్యాలను కాలానుగుణంగా అభివృద్ధి చేసి ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులను పెట్టబోయే పరిశ్రమలకు కావలసిన మానవ వనరులను సిద్దం చేసి రాష్ట్రంలో నిరుద్యోగతను తగ్గించమే లక్ష్యమని తెలిపారు. నైపుణ్య సర్వేలో ప్రజలందరు స్వచ్చంధంగా పాల్గొనలాని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఎంపిడిఒ శ్రీహరి మాట్లాడుతు ఆధార్‌కార్డు ఆధారంగా గణన జరుగుతుందని తెలిపారు. అభ్యర్ధులకు ఓటిపి వస్తుందని ఆ ఓటిపి అప్లోడ్ చేసిన తరువాత నైపుణ్యం యాప్‌లో రిజిష్టేషన్ పూర్తి చేస్తారని ఆయన తెలిపారు. ఈనైపుణ్య గణన సర్వే గ్రామవార్డు సచివాలయ సిబ్బంది చే చేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో బుచ్చి మండల సచివాలయం సిబ్బంది ,విఒపిఆర్‌డి పాల్గొన్నారు.

## డిఈఓను సత్కరించిన ఏపీయూఎస్ నాయకులు



నెల్లూరు, నవంబరు2 ప్రభాతవార్త-విద య ఇటీవల నూతన జిల్లా విద్యాశాఖ అధికారిగా పదవీబాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ఆర్ బాలాజీరావును శనివారం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు ఆయన కార్యాయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు డిఈఓను శాలువా కప్పి , పుష్పగుచ్చాలు అందించి ఘనంగా సత్కరించారు. సంఘనాయకులు మాట్లాడుతు జిల్లాలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్ష్య కార ్యదర్శులు కేకే.గోపాలాచార్యులు, పిఅనిల్‌కుమార్, నాయకులు రాజేశ్వరరావు, ఎల్.వాసు, శ్రీనివాసులు నాయుడు, రాజశేఖర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కార్తీక పూజలు



**కోవూరు, నవంబర్ 2 ప్రభాతవార్త** : కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షిసమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో శనివారం కార్తీక మాస పర్వదినం సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రధాన అర్చకులు సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు ప్రత్యేకంగా పూజలు నిర్వహించుకుని ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన 68వ రాష్ట్రస్ధాయి యోగా ఛాంపియన్‌షిప్‌పోటీలు

-యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సొంతం
-జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీరావు






**నెల్లూరు, నవంబరు2 ప్రభాతవార్త-విద్య** రాష్ట్రపాఠశాలల క్రీడా సమాఖ్యఆధ్వర్యంలో శనివారం నగరంలోని స్దానిక దర్గామిట్టలోని జిల్లాపరిషత్ పాఠశాలలో 68వ రాష్ట్రస్దాయి అండర్-14, అండర్-17 బాలబాలికల యోగా ఛాంపియన్ షిప్‌పోటీలను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఆర్.బాలాజీరావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి పోటీలను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నగరంలో రాష్ట్రస్దాయి ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహించటం సంతోష ంగా ఉందన్నారు. నేటి యాంత్రిక జీవితంలో యువత చిన్న తనంలోనే అనేక శారీక రుగ్మతులకు గురిఅవుతున్నారన్నారు. విద్యార్ధి దశనుండే చిన్నారులు క్రీడలు ,యోగాను వారిజీవితంలో బాగసా ్యమ్యం చేసుకోవాలని సూచించారు. యోగాతో సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చున్నారు. జిల్లా స్కూల్‌గేమ్స్ అసోసియేషన్ కార్యదర్శి విజయ మాట్లాడుతు రాష్ట్రంలోని 13 జిల్లాలనుండి క్రీడాకారులు ఈ పోటీల్లో పాలొ ్గనేందుకు నెల్లూరుకు రావటం జరిగిందన్నారు. వీరికి అరసరైమన అన్నీ సదుపాయాలు కలి ్పంచటం జరిగిందన్నారు. ఈ పోటీలను విజయవంతం చేసేందుకు జిల్లాలోన్ని పిఈటీలు ఇక్కడికి రావటం సంతోషంగా ఉందన్నారు. రెండు రోజులపాటూ నగరంలో ఈ పోటీలను నిర్వహించనున్నామని తెలిపారు. జిల్లా క్రీడాధికారి ఆర్‌కే.యతిరాజ్‌మాట్లాడుతు స్కూల్‌గేమ్స్ ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్రస్దాయి యోగా చాంఫియన్ షిప్ నిర్వహణకు అవసరమైన అన్నీ చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. తోలుత జాతీయ జెండాను ఎగురవేసి క్రీడలనుప్రారంబించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప విద్యాశాఖ అధికారులు లక్ష్మీ ప్రసన్న, మహబూబ్‌బాషా, ఎంఈఓ తిరుపాలు, జిల్లా ఒలింపిక్ సంఘం కారర్యదర్శి గురుప్రసాద్, కె.ప్రభాకర్‌రెడ్డి, శ్రీరేష్, శాప్ పిఈటి సంఘ నాయకులు ధామస్ పీటర్, ఎం.నిరంజన్, పివి.కృష్ణారెడ్డి, జ్యోతిర ్మయి, అహల ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీలు



**కొడవలూరు (విడవలూరు), నవంబర్ 2, ప్రభాతవార్త** మండలంలో యల్లాయపాలెం పంచాయితీ దాసరిపాలెం, రాజుపాలెంలో ఎరువులు దుకాణాలను ఆత్మకూరు ఏడిఏ దేవసేన శనివారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుకాణ డీలర్లు రైతులకు విత్తనాలు అమ్మకంలో తప్పనిసరిగా బిల్లులు చెల్లించాలి అదే విధంగా రికార్డులో నిల్వ నమోదు చేయాలని సూచించారు. రైతులు విత్తనాలను మొలక కట్టి చూసుకొని నారుమల్లు పోసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సిసిహెచ్ శ్రీలక్ష్మి, విఏఏ శ్రీశివిజ్ఞాన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వేలో అర్జీలు వెల్లువ



**విడవలూరు, నవంబర్ 2, ప్రభాతవార్త** మండలం పార్లపల్లి గ్రామంలో జరిగిన రీ సర్వే గ్రామ సభ కార్యక్రమంలో ఇంచార్జి తహశీల్దార్ స్ఫూర్తి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. రైతుల వద్ద నుండి అర్జీలు సుమారు 34 అర్జీలు వచ్చినట్లు డిప్యూటీ తహశీల్దార్ సాయి చందు తెలిపారు. వీటిల్ని పరిశీలన చేసి తగు చర్యలు తీసుకుంటామని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామిశెట్టి స్వామి, మండల సర్వేయర్ మస్తాన్ భాష, ఆర్ఐ సలీం, విఆర్ఓ నిఖీల్, టిడిపి నాయకులు రామిశెట్టి వెంకటేశ్వర్లు, పంచాయితీ కార్యదర్శి తిరుపతయ్య పలు శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.